క్లుప్తంగా

పశుగ్రాసం దగ్ధం

పాములపాడు: స్థానిక పెద్దబావి కాలనీలో రైతు ఆరె సుబ్బారావుకు చెందిన గడ్డి వామికి మంగళవారం ప్రమాద వశాత్తు నిప్పంటుకుంది. గమనించిన రైతులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పక్కనున్న గడ్డి వాములకు అగ్ని ప్రమాదం తప్పింది. ప్రమాదంలో దాదాపు లక్ష రూపాయల మేర ఆస్తినష్టం సంభవించినట్లు రైతు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా: స్థానిక మోడల్‌స్కూల్లో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమేష్ సోమవారం తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఈనెల 31తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో ప్రవేశపరీక్ష ఉంటుందని చెప్పారు. పాఠశాలలో ఏ, బీ సెక్షన్లలో 80సీట్లు ఉండగా వందసీట్ల వరకు చేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు.

తీర్థావళితో ముగిసిన ఉత్సవాలు


స్వామి అమ్మవార్లను గ్రామంలో ఊరేగిస్తున్న గ్రామస్తులు

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలోని శ్రీ కాశీ చంద్రమౌళీశ్వరస్వామి తిరునాల మహోత్సవం మంగళవారం తీర్థావళి కార్యక్రమంతో ముగిసినట్లు ఆలయ ఈఓ కార్తీక్ తెలిపారు. మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించారు. తిరునాల మహోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన గ్రామస్తులు, భక్తులు, నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జూపాడుబంగ్లాలో మూడు పరీక్షా కేంద్రాలు

జూపాడుబంగ్లా: పదో తరగతి విద్యార్థుల సౌకర్యార్థం మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ఈ ఏడాది మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంఈఓ–1 చిన్నమద్దిలేటి సోమవారం తెలిపారు. గతేడాది రెండు పరీక్షా కేంద్రాలుండగా ఈ ఏడాది పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్‌స్కూల్, గురుకుల పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం 593మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఈనెల 18 నుంచి పరీక్షలు ప్రారంభంకానుండగా సెట్–1, సెట్–2 ప్రశ్నాపత్రాలు పోలీసుస్టేషన్‌లో భద్రపర్చినట్లు తెలిపారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి


వీధుల్లో కేంద్ర బలగాల కవాతు

పాములపాడు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆత్మకూరు సీఐ నాగభూషణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. బస్టాండ్ సెంటరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు అశోక్, హరిప్రసాద్, భూపాలుడు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పోలీసుల కవాతు

ఆత్మకూరు: పట్టణంలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, గౌడ్‌సెంటర్, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మకూరు సీఐలు నాగభూషణ్‌యాదవ్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నారాయణ రెడ్డి, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమెండర్ పంకజ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకాలకు 24 గంటల కరెంటు ఇవ్వండి

జూపాడుబంగ్లా: మండలంలోని తంగడంచ గ్రామంలోని తాగునీటి పథకాలకు 24గంటల పాటు కరెంటు సరఫరా చేయించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్, సురేష్ ట్రాన్స్‌కో ఏఈ రామాచారిని కోరారు. మంగళవారం వారు జూపాడుబంగ్లా ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈని కలిసి త్రీఫేస్ కరెంటు సక్రమంగా లేనందున తాగునీటి సమస్య నెలకొంటుందని తెలిపారు. అలాగే సమస్యను గ్రామస్తులు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ట్రాన్స్‌కో ఎస్ఈ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఏఈ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, హుసేన్‌భాష, చుక్కరాజు, కర్ణ, రామ్ తదితరులు పాల్గొన్నారు.


పాములపాడు ఆసుపత్రిలో బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


పగిడ్యాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న నాయకులు


బుక్కాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు చేస్తున్న మండల నాయకులు

ప్రజా సంక్షేమం కోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నందికొట్కూరు: ప్రజా సంక్షేమం కోసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారా సుధీర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పేదలపై తరగని ప్రేమ ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అడుగడుగునా కష్టాలు ఎదురొచ్చినా ధైర్యంగా ముందడుగు వేశారన్నారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా పేదల ఇంటివద్దకే సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు చాంద్‌బాషా, చిన్నరాజు, లాలు ప్రసాద్, సురేష్, కో ఆప్షన్ సభ్యులు గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, జేసీఎస్ మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, నాయకులు అబుబక్కర్, సురేష్, ఉపేంద్రారెడ్డి, శ్రీకాంత్, రజినీకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో ఘనంగా వేడుకలు

వెలుగోడు: మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోతుకూరు గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అలాగే పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని మదీనా సెంటర్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ జయపాల్, జేసీఎస్ తాలుకా ఇన్‌చార్జ్ దేశం తిరుపం రెడ్డి, నాయకులు షంషీర్ అలీ, రామ్మోహన్ రెడ్డి, పులి సుబ్బారెడ్డి, ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


మోతుకూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా


నందికొట్కూరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అంతకు మునుపు పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి బైక్‌ర్యాలీగా నంద్యాల మలుపు చేరుకొని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, పువ్వాడ భాస్కర్, విజయ్‌చౌదరి, సుల్తాన్, హనుమంతరెడ్డి, రఫి, దరగమ్మ, మహబూబ్ బాష, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

కొత్తపల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, కో–ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపీటీసీలు బాలరాజు, శివన్న, నాయకులు పరశురాముడు, మహబూబ్ బాషా, శ్రీనివాస రెడ్డి, చింతమాను శ్రీనివాసులు యాదవ్, మొల్ల బాషా తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండులోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పల్లె అరుణమ్మ, ఎంపీటీసీలు పగడం గోపాల్, స్వాములు, చంద్రమోహన్‌నాయుడు, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఉస్మాన్‌బాష, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, నాయకులు పాల్గొన్నారు.

పాములపాడు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు విజయసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ చౌడయ్య, జిల్లా నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కోట్ల నాగేశ్వరరెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్‌రావు, సర్పంచు వరప్రసాద్, నాయకులు బంగారం, సమ్మద్, బుడ్డన్న, లక్ష్మణగౌడు, సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది: బుక్కాపురంలో మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, బూత్‌కమిటీల కన్వీనర్ కుంచపు శ్రీనివాసులు, యూత్ విభాగం నాయకులు రఘురామిరెడ్డి, సలహామండలి చైర్మన్ శరభారెడ్డి, నాయకులు బాల వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ కొమ్మా ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం


మోటార్లను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

నందికొట్కూరు: పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా రక్షిత మంచినీటి సరఫరా పథకం నుంచి నీళ్లు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మల్యాల సమీపంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని చైర్మన్, కమిషనర్ సుధాకర్‌రెడ్డి, డీఈ నాయబ్ రసూల్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన


పట్టాలు అందుకున్న లబ్ధిదారులతో వైఎస్సార్‌సీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలన కొనసాగిస్తున్నారని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో ఇంటి స్థలాలు మంజూరైన 130 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవమ్మతో కలిసి పట్టాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్‌యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాఘవ రెడ్డి, నాగభూషణం, కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం


అక్కా, చెల్లెమ్మలతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డాక్టర్ సుధీర్

మిడుతూరు: మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకు అనుగుణంగానే మహిళల పేరిట సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పథకాలకు రూపకల్పన చేశారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ తెలిపారు. మంగళవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో వైఎస్సార్ చేయుత నాల్గవ విడత చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మెగా చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు మహిళలల రుణాలు మాఫీ చేస్తానని, నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తానని, నిరుద్యోగులకు భృతి ఇస్తానని 650 మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ కొత్త డ్రామా తెరపైకి తీసుకొచ్చారని ఎద్దేవ చేశారు. ఎన్నికలల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు అక్కచెల్లెమ్మలంతా అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ చేయుత నాల్గవ విడత కింద మండలంలో 2,685 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 5 కోట్ల 3 లక్షల 44 వేల మెగాచెక్కును అందజేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నాయకులు నాగతులసి రెడ్డి, నబిరసూల్, తువ్వా లోకేశ్వరరెడ్డి, తువ్వా శివరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హాజరైన పొదుపు గ్రూపుల మహిళలు

నేడు 'డయల్ యువర్ డీఎం'

నందికొట్కూరు: బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తునట్లు డీఎం నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 1 నుంచి 2 గంట వరకు ప్రయాణికులు తమ సమస్యలపై సెల్ 99592 25799 నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. ప్రయాణికులు, ప్రజలు పాల్గొని అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మహానంది: పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులు కల్పించాలని, పాత అధికారుల పేర్లు వెంటనే మార్చాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణి ఆదేశించారు. బండిఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సుమతితో కలిసి పరిశీలించారు. ఈఆర్ఓ మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు.

ఎదురుపాడులో నీటి సమస్యకు చెక్

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నీటి సమస్యను సర్పంచు షేక్ నాజియా ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతకు వివరించగా ఆమె ఎంపీపీ నిధుల నుంచి రూ.1.20 లక్షలు మంజూరు చేశారు.దీంతో వైఎస్సార్‌సీపీ నాయకుడు రహంతుల్లా గ్రామంలో బోరువేయించి, మంగళవారం విద్యుత్ మోటారు అమర్చి ఎస్సీకాలనీకి నీటి లేకుండా చేశారు.

పేదవాడికి మెరుగైన వైద్యమే ధ్యేయం

వెలుగోడు: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మోతుకూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడను మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలో ఆసుపత్రుల ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రూ.6.10 కోట్లతో వెలుగోడులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వేల్పనూరులో రూ.2.10 కోట్లతో సీహెచ్‌సీ నిర్మించామన్నారు. ఇలా అన్ని మండలాల్లో ఆసుపత్రుల రూపురేఖలు మార్చామని చెప్పారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామ సుబ్బారెడ్డి, బోగోలు సుదర్శనం, దేశం తిరుపంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కాంపౌండ్ వాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ప్రతి ఇంటికీ కుళాయి


కుళాయిని పరిశీలిస్తున్న ఎంపీపీ యశస్విని

మహానంది: ఇంటింటికీ సురక్షిత తాగునీరు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని తెలిపారు. సొంత గ్రామం సీతారామాపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బుడ్డారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, శేఖర్‌రెడ్డి, పీఎస్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో సారా విక్రేతల అరెస్ట్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం పరిధిలో నాటుసారా విక్రయిస్తున్న మహారాష్ట్రకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం శ్రీశైలంలో మహారాష్ట్రకు చెందిన నవీన్‌ప్రకాష్, సాగర్ హుకుమ్, బైసేదేరితేజ్‌జీవన్ వద్ద 15లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

ప్రజల కోసం పని చేస్తున్న నాయకుడు జగనన్న

పాములపాడు: రాష్ట్రంలో ప్రజల కోసం చిత్తశుద్ధతో పని చేస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రవరం గ్రామంలో పరిచయ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో నడవాలంటే మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. పేదల జీవన ప్రమాణాలు మారాలని దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు నగదు పథకాలు అందిస్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారన్నారు. త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు జగనన్న కోసం కదం తొక్కాలని అఖండ మెజార్టీతో మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, సర్పంచు రామస్వామి, మండల కార్యదర్శి మధుసూదన్‌రావు, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు కోట్ల నాగేశ్వరరెడ్డి, చౌడయ్య, శేషులు, బాలీశ్వరరెడ్డి, రామక్రిష్ణారెడ్డి తదితరులుపాల్గొన్నారు.


వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న డాక్టర్ దారా సుధీర్

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

జూపాడుబంగ్లా: సైనికుల్లా కష్టపడి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుందామని జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జూపాడుబంగ్లాలో రమేష్‌రెడ్డి ఇంటివద్ద వివిధ గ్రామాలకు చెందిన బూత్‌కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్ని పార్టీలు కట్టుకొని వచ్చినా జగనన్న గెలుపును అడ్డుకోవడం సాధ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి అందాయని.. వాటిని ఓ పర్యాయం లబ్ధిదారులకు గుర్తుచేసి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా ఆశీర్వదించాలని కోరాలన్నారు. కార్యక్రమంలో పీఎం నాగిరెడ్డి, కోసిక తరుణ్‌రెడ్డి, సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, దినేష్, గోవిందు, బాలస్వామి, హరికృష్ణ, సురేష్, మద్దిలేటిరెడ్డి, అల్లావుద్దీన్, చిన్నమల్లయ్య, హేమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- ఎందరు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరు
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఆత్మకూరు, బండిఆత్మకూరు మండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

మహానంది: ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దని ఏపీ శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. బి.కోడూరు, కడమలకాల్వ, ఈర్నపాడు, బండిఆత్మకూరు, జి.లింగాపురం, పెద్దదేవలాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, సొసైటీ గోడౌన్లను ప్రారంభించారు. కడమలకాల్వలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. అబద్ధాలను పదేపదే చెబితే నిజాలవుతాయన్న భ్రమలో ఉన్నారన్నారు. ఎన్ని పార్టీలు, ఎంత మంది నేతలు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక నాయకులపై సోషల్‌మీడియా వేదికగా లేనిపోని ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు.

టీడీపీకి షాక్.. వైఎస్సార్‌సీపీలోకి 70 కుటుంబాలు

బండిఆత్మకూరు మండలంలో టీడీపీకి షాక్ తగిలింది. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో 70 కుటుంబాల వారు వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గతంలో పార్టీని వీడి టీడీపీలో చేరిన వారు తిరిగి సొంతగూటికి వచ్చారు. వారందరికీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ ముంతల మధురాణి, సర్పంచ్ సంధ్య, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ అర్జున్, నాయకులు జమాల్, దీప్‌కాంత్‌రెడ్డి, బూరుగ శివలింగం, బాబురెడ్డి, శ్రీరామ్‌రెడ్డి పాల్గొన్నారు.


కడమలకాల్వలో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ప్రజల ఆశీస్సులే శ్రీరామ రక్ష

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ అధికంగా ఉందని, ప్రజల ఆశీస్సులే తనకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కరివేన గ్రామంలో 33కేవీ సబ్‌స్టేషన్, వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గాన్ని శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేశారని, ప్రతి పేదవాడికి తాను సాయపడుతూ అండగా ఉన్నానని అన్నారు. కరివేన గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు, కరివేణ, నల్లకాల్వ, కొత్త రామాపురం గ్రామాలకు లో ఓల్టేజీ సమస్య ఉండదని, రైతులకు బోరుబావుల కింద ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందించవచ్చని చెప్పారు. వెంకటాపురం గ్రామంలో రూ.20లక్షలతో నూతన సీసీ రోడ్లకు భూమి పూజ చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి, ఎంపీపీ తిరుపాలమ్మ, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, సర్పంచ్ మాణిక్యమ్మ, జయన్న, కుందూరు శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేశ్వర రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్, ట్రాన్స్‌కో ఏడీ రమేష్‌బాబు, ఏడీఏ ఆంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.


కరివేనలో 33కే సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా